# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, జనవరి 4, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 2

శక సంవత్సరం – 1935, పుష్యం – 14

**SATURDAY, THE 4th JANUARY, 2014**

**13 L.A. XII - III SESSION, VOL— VI No. - 2**

**14 - Paush, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి ఆర్. వనితా రాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా.( శ్రీమతి) వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవ రావు<br>శ్రీ కె. వెంటేశ్వర రావు<br>శ్రీ డి. జగన్ మోహన్ రావు<br>శ్రీ బి. ప్రభాకర రావు<br>శ్రీమతి కె. భారతి<br>శ్రీమతి డి. విజయ కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**
**(12వ సమావేశపు మూడవ సమావేశము : ఎనిమిదవరోజు)**

**శనివారము, జనవరి 4, 2014**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు – (అనుబంధం – 1)
4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం
5. సభా కార్యక్రమము
6. సభా కార్యక్రమము

-------

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**శనివారం, జనవరి 4, 2014**

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

(సభ సమావేశమైన వెంటనే కొందరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "జై సమైక్యాంధ్ర" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేస్తూ పోడియం దగ్గరికి వచ్చారు)

(అదే సమయంలో కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని పోడియం దగ్గరికి నినాదాలు చేస్తూ వచ్చారు)

MR.SPEAKER: Please co-operate. దయచేసి సహకరించండి. సభలో ప్రశాంతమైన వాతావరణం తీసుకురండి. మీకు చర్చించడానికి అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి.

(అంతరాయం)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు "తెలంగాణ బిల్లుకు అందరూ సహకరించాలి" "సభ్యుల అభిప్రాయాలను రికార్డ్ చేసి రాష్ట్రపతి గారికి వెంటనే పంపించాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

(కొందరు టి.డి.పి సభ్యులు "తెలంగాణ ముసాయిదా బిల్లుపై వెంటనే శాసనసభలో చర్చ చేపట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని గౌరవ సభాపతివైపు ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

దయచేసి సహకరించండి. Please co-operate and go back to your seats. చర్చించడానికి మీకు అవకాశం ఇచ్చినప్పుడు చర్చించండి.

(అంతరాయం కొనసాగింపు)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

ఈనాటి వాయిదా తీర్మానాలు.

1) సమైక్యాంధ్ర, తెలంగాణ ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీ అబ్దుల్ గనీ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

2) రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని కోరుతూ శాసనసభలో తీర్మానం చేయడం గురించి శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(అంతరాయం )

You must co-operate. దయచేసి సహకరించండి. Please go back to your seats.

(అంతరాయం )

ఈ విధంగా సభా సమయం వృథా చేసుకోవడం సబబు కాదండీ. You must co-operate. Let us go on to question hour. Please co-operate.

(అంతరాయం)

Please co-operate. I urge the Members not to bring placards and posters into the House. I request the Floor Leaders to please call back your Members. Let us go on with the discussion.

(అంతరాయం )

సభను రోజూ వాయిదా వేసుకుంటే ఏ మాత్రం ఉపయోగం ఉండదు. దయచేసి సహకరించండి. I urge the Members not to bring placards and posters into the House. దయచేసి సహకరించండి.

(అంతరాయం )

The House is adjourned for one hour.

(The House then adjourned at 9.06 a.m.)

ఉ.10.30

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.10.38 ని.లకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు – (అనుబంధం – 1)

మిస్టర్ స్పీకర్: దయచేసి గౌరవ సభ్యులందరూ సభ సజావుగా జరిగేందుకు సహకరించాలి. You must come to the rescue of the Chair. At some point of time, discussion should take place in this House. Please go back to your seats. All the questions are deemed to have been answered. Please go back to your seats. Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

("సమైక్యాంధ్ర కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ మరియు పోస్టర్స్ చేతబూని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు శ్రీమతి శోభా నాగిరెడ్డి, సర్వశ్రీ కె. శ్రీనివాసులు, ఎన్.ప్రసన్నకుమార్ రెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు, తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ పి.అబ్దుల్ ఘని, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, కె.ఈ. ప్రభాకర్, శ్రీమతి కె.లలిత కుమారి, శ్రీ టి. రామారావు తదితరులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

**Annual Report of the Infrastructure Corporation of Andhra Pradesh Limited for the years 2005-06, 2006-07, 2007-08, 2008-09, 2009-10 and 2010-11**

"A Copy in each of the 1st, 2nd, 3rd 4th 5th, and 6th Annual Reports of the Infrastructure Corporation of Andhra Pradesh Limited for the years 2005-06, 2006-07, 2007-08, 2008-09, 2009-10 and 2010-11, as required under Section 619-A(3) of the Companies Act, 1956, along with reasons for delay".

## సభా కార్యక్రమము

("తెలంగాణ ముసాయిదా బిల్లుపై వెంటనే చర్చ ప్రారంభించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ మరియు పోస్టర్స్ చేతబూని భారతీయ జనతా పార్టీ గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన్ రెడ్డి మరియు యెండల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గౌరవ సభ్యులు సర్వశ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, టి.హరీష్ రావు, కె.తారక రామారావు, ఎన్. ఓదేలు తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి తదితరులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(సభకు అంతరాయం)

దయచేసి గౌరవ సభ్యులందరినీ సభాముఖంగా నేను కోరుతున్నదేమిటంటే మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సభ సజావుగా జరిగేందుకు తోడ్పడండి. Please go back to your seats. ప్రశ్నోత్తరాల సమయం అయిపోయింది. చర్చలోకి వెళ్దాం. చర్చలో అందరు పాల్గొనండి. Please go back to your seats. దయచేసి సహకరించండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(సభకు అంతరాయం)

The House is adjourned for One hour at 10.39 a.m.

**(The House then adjourned for One Hour at 10.39 A.M.)**

మ.12.40

( విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.42 నిమిషాలకు సమావేశమైనది, గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

(సర్వశ్రీ ఎస్. ప్రసన్నకుమార్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి, మరికొంత మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "సమైక్యాంధ్ర కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అన్న ప్లకార్డులు చేతపట్టుకొని స్పీకర్ పోడియం వద్ద "జై సమైక్యాంధ్ర " అంటూ నినాదాలు చేయసాగారు.)

( అంతరాయం)

MR.DEPUTY SPEAKER : Please sit down.

( "సమైక్యాంధ్ర కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అంటూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్.విజయమ్మ, గౌరవ సభ్యులు శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి ఉప సభాపతి వద్దకు వెళ్లారు.)

MR.DEPUTY SPEAKER : Please resume your seats, Please cooperate.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు, మరికొంత మంది తెలుగు దేశం పార్టీ సభ్యులు " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి " అని రాసి ఉన్న ప్లకార్డులు చేత పట్టుకొని పోడియం ముందు " సేవ్ ఆంధ్రప్రదేశ్ " అంటూ నినాదాలు చేయసాగారు. )

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please resume your seats.:

(టిడిపికి చెందిన కొంత మంది తెలంగాణా సభ్యులు "తెలంగాణా బిల్లుకు అందరు సహకరించాలి" అని రాసి ఉన్న ప్లకార్డును చేత పట్టుకొని పోడియం ముందు "జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు. )

MR.DEPUTY SPEAKER : All the Floor Leaders are requested to call back your Members to run the House.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు శ్రీ కె.టి. రామారావు తదితరులు " సభ్యుల అభిప్రాయాలను రికార్డు చేసి రాష్ట్రపతి గారికి పంపించాలి " అని రాసి ఉన్న ప్లకార్డులను చేత పట్టుకొని పోడియం వద్దకు చేరి తెలంగాణా బిల్లుపై వెంటనే చర్చ చేపట్టాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించ సాగారు)

("జై తెలుగు తల్లి, సమైక్యాంధ్రప్రదేశ్ వర్ధిల్లాలి - కాంగ్రెస్ ఎంఎల్ఏల ఫోరం" అని రాసి ఉన్న ప్లకార్డును చేతపట్టుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ''జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేస్తూ పోడియం దగ్గర నిలుచున్నారు. )

(సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER : The House is adjourned to meet again at 9.00 am on Monday.

(The House then adjourned at 12-45 pm. to meet again at 9-00 am. on Monday the 6th January, 2014. )

*****